# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం - 4
## సాంఘికశాస్త్రం పేపర్-I
## [వనరుల అభివృద్ధి, సమానత (భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం)]

**సమయం : గం. 2 : 45 ని॥లు** **మార్కులు : 40**

**I ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నారూపలు నాల్గింటికి 12 నుండి 15 వాక్యాలలో సమాధానం రాయండి.**

**4 × 4 = 16 మా**

1. ఎ) ఈశాన్య రాష్ట్రాలలో జనసాంద్రత తక్కువగా ఉండటానికి కారణాలు తెలుపండి. (వి.అ.)

(లేదా)

బి) "ఒక దేశ అభివృద్ధి అంటే మానవాభివృద్ధియే". దీనిని సమర్థిస్తూ ఒక వ్యాసం రాయండి. (వి.అ.)

2. ఎ) భారతదేశంలో ఋతుపవనాలు ప్రవేశించే విధానాన్ని వివరించండి. (వి.అ.)

(లేదా)

బి) భారతదేశంలో ఆహారపదార్థం లభ్యత ఏ విధంగా ఉన్నదో తెలుపండి. (వి.అ.)

3. ఎ) ప్రభుత్వం ఖర్చు పెట్టడం ద్వారా కానీ లేక బ్యాంకులు రుణాలు ఇవ్వడం ద్వారా కానీ గాయత్రి తన భూమికి సాగునీరు అందించడానికి బావి తవ్వుకోగలదు. ఈ సాగునీటి ద్వారా గాయత్రి తన భూమిలో రెండవ పంటగా గోధుమ సాగు చెయ్యగలుగుతుంది. 2.5 ఎకరాల గోధుమపంటలో (విత్తనం, నీళ్ళుపెట్టడం, ఎరువులు చల్లటం, కోతకొయ్యటం వంటి అన్ని పనులు కలిపి) ఇద్దరు వ్యక్తులకు 50 రోజుల పాటు పని దొరుకుతుంది. అంటే ఆమెకున్న భూమిలో మరో ఇద్దరికి ఉపాధి దొరుకుతుంది. ఒక ఆనకట్ట కట్టి, ఇటువంటి అనేక రైతుల భూములకు సాగు నీరు అందించడానికి కాలువలు తవ్వామనుకుందాం. దీని ద్వారా వ్యవసాయ రంగంలోనే ఉపాధి అవకాశాలు లభించి అల్ప ఉపాధి వంటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయి. (ఇ.అ.చ.వ్యా)

ప్రశ్న : వ్యవసాయ రంగంలో గ్రామీణ పేదరికాన్ని తగ్గించడంపై వ్యాఖ్యానించండి.

(లేదా)

బి) భూగర్భ జలాలకు సంబంధించి ప్రస్తుత చట్టాలు ఇప్పటి పరిస్థితులకు అనువైనవి కావు. భూమి హక్కుకు, భూగర్భజలాలపై ఉండే హక్కుతో సంబంధం కలపటం అన్నది ఈ నియమాలలో ఉన్న లోపం. భూమిపై నుంచే భూగర్భ జలాలను తోడుకోవాలి కాబట్టి ఈ నియమాలను రూపొందించారు. భూమి కింది నుంచి తీసిన భూగర్భజలాలపై ఆ భూయజమానికి హక్కు ఉందని భావించారు. దీని అర్థం భూగర్భజలంపై భూమి ఉన్న వాళ్ళకే హక్కు ఉంటుంది. భూగర్భజలాల నుంచి ఎంత తోడుకుంటారన్న దానిపై ఎటువంటి పరిమితి విధించలేదు. (ఇ.అ.చ.వ్యా)

indiavidya.com

**ప్రశ్న:** భూగర్భజలాల వినియోగం పై చట్టాలలో ఉండాల్సిన ముఖ్య నిబంధనలను సూచించండి.

4. ఎ) భారతదేశంలో స్త్రీ శిశుహత్యలు (భ్రూణహత్యలు–Female foeticide) ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతున్నాయో కారణాలు తెలుపండి. (సమ.అం.ప్ర.)

(లేదా)

బి) వలస కుటుంబాలలోని పిల్లలు బడికి వెళ్ళడంలో ఉండే ఇబ్బందులను చర్చించండి.

**II ఈ క్రింది ప్రశ్నలు అరింటికి 5 లేదా 6 వాక్యాలలో సమాధానములు వ్రాయండి. 6 × 2 =12 మా**

5. ప్రపంచ వాణిజ్యసంస్థ గూర్చి రాయండి. (వి.అ.)

6. నివాస ప్రాంతాలు ఎందుకు మారుతాయో వివరించండి. (వి.అ.)

7.

**పట్టిక 6 హిమాచల్ ప్రదేశ్‌లో ప్రగతి**

| | హిమాచల్ ప్రదేశ్ | | భారత దేశం | |
|---|---|---|---|---|
| | 1993 | 2006 | 1993 | 2006 |
| (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సంవత్సరాలు మించిన) మగపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |

indiavidya.com

ఈ పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. (స.నై.)

ఎ) విద్యారంగంలో ముందు వరుసలో ఏ ప్రాంతం ఉంది?

బి) నీ దృష్టిలో దేనికి అభివృద్ధిలో ప్రథమ స్థానాన్ని కేటాయిస్తావు. ఎందుకు?

8. ప్రపంచంలో 1500 సం॥లో 458 మి॥ యూరప్‌లో 84 మి. 1900లో ఆసియా జనాభా 1650, 2012లో 1052 మి. 2050లో ఆఫ్రికా జనాభా 1766 మి. ఆసియా 5268 మి॥ 1500 సం॥లో ఆఫ్రికా జనాభా 86, ఆసియా 243 మి॥. 1900 సం॥లో యూరప్–ఆఫ్రికా జనాభాలు 408 మరియు 133 మి॥లు. 2050 సం॥లో ప్రపంచ జనాభా 8909 మి॥లు 2050లో యూరప్ జనాభా 628 మి॥, 2012 లో 740 మి॥. ఆసియా జనాభా 1900లో 4250 మి॥, 1900 సం॥లో 947 మి॥లు. 2012లో ఆఫ్రికా జనాభా 1,052 మి॥లు.

**ప్రశ్న:** పై గణాంకాలను ఈ క్రింది పట్టికలో నింపండి. (స.వై.)

indiavidya.com

indiavidya.com

| ప్రాంతం/సం॥ | 1500 | 1900 | 2012 | 2050 |
|---|---|---|---|---|
| ప్రపంచం | | | | |
| ఆఫ్రికా | | | | |
| ఆసియా | | | | |
| యూరప్ | | | | |

9. భారతదేశ పటంలో కింది వానిని గుర్తించండి.

1) హిమాలయాలు 2) ... భూమి 4) థార్ ఎడారి



10. ఆధునిక దేవాలయాలుగా కీర్తింపబడ్డ ఆనకట్ట నిర్మాణాలు, ఇటీవల కాలంలో ప్రాంతాల మధ్య తీవ్ర పరిణామాలకు దారితీస్తున్నాయి. వీటి నిర్మాణంలో ప్రభుత్వాలు వ్యవహరించాల్సిన తీరును రాయండి. (ప్రశంస – సున్నితత్వం)

**III అతిలఘు సమాధాన ప్రశ్నలు : 7 × 1 = 7 మా॥**

11. ప్రపంచీకరణ ప్రభావం ఉత్పత్తిదారులు, కార్మికులపై ఒకే విధంగా లేదు ఎలా? (వి.అ.)

12. ఒక దేశంలో లేదా ప్రాంతంలో ఒక నిర్ధిష్ట కాలంలో ఉదాహరణకు 10 సంవత్సరాలలో ప్రజల సంఖ్యలో మార్పుని జనాభాలో మార్పు అంటారు. ఈ మార్పుని ఏ విధంగా వ్యక్తపరచవచ్చు. (వి.అ.)

13. కింది పట్టికను పరిశీలించి, ప్రశ్నకు జవాబును రాయండి.

indiavidya.com

indiavidya.com

| సాంప్రదాయ భారతీయ కాలాలు | | |
|---|---|---|
| ఋతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లీషు నెలలు (సూర్యమాన సంవత్సరం) |
| వసంతం | చైత్రం – వైశాఖం | మార్చి – ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠ – ఆషాఢం | మే – జూన్ |
| వర్ష | శ్రావణం – భాద్రపదం | జులై – ఆగస్టు |
| శరత్ | ఆశ్వయుజం – కార్తీకం | సెప్టెంబరు – అక్టోబరు |
| హేమంతం | మార్గశిరం – పుష్యం | నవంబరు – డిసెంబరు |
| శిశిరం | మాఘం – ఫాల్గుణం | జనవరి – ఫిబ్రవరి |

**ప్రశ్న :** భారతదేశంలో ఏ ఏ నెలలో వర్షం సంభవిస్తుంది?

14. నేడు మహిళలు దాడులు పెరిగి, వారి ఉపాధి అవకాశాలు నిమిత్తం బయటకు వెళ్ళడంపై అభద్రతాభావం చోటుచేసుకుంటున్నది. భద్రతతో కూడిన సురక్షిత వాతావరణం కల్పించడాన్ని నీవు సూచించు మార్గం ఏమిటి? (స.అం.ప్ర.)

15. భారతదేశం – నైరుతి ఋతుపవనాల ప్రవేశం మ్యాపు (ప.నై.)
నైరుతి ఋతుపవనాలు ముందుగా మన దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తున్నాయి?

indiavidya.com




పటం 3 : భారతదేశం – నైరుతి ఋతుపవనాల ప్రవేశం.

కిలోమీటర్లు

indiavidya.com

indiavidya.com

16. మనదేశంలో ఏ రాష్ట్రములలో నైరుతి ఋతుపవనాలు ప్రభావం లేదు?

17. "సామాజిక ఆర్థిక ప్రగతికి అక్షరాస్యత కీలకమైనది" దీని గురించి నీవు ఏమంటావు.

**IV బహుళైచ్ఛిక ప్రశ్నలు. (18-21-వి.అ.) 10 × 1/2 = 5మా॥**

18. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం వస్తుసేవల విలువ. ( )

1) GDP 2) NDP 3) GNP 4) NNP

19. ఈ క్రింది వాక్యాలలో తప్పుగా పేర్కొనబడిన వాక్యం. ( )

1) ఉష్ణప్రాంతాలు భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్నవి.

2) కర్కటరేఖకు దక్షిణ ప్రాంతం ఉష్ణమండలంలో ఉంది.

3) భూఉపరితల ఉష్ణోగ్రతలు సూర్యపుటంపై ఆధారపడును.

4) ధృవాలపై పోవుకొద్దీ సగటు వార్షిక ఉష్ణోగ్రతలు పెరుగుదాయి.

20. IPCC అనునది ( )

1) అంతర్జాతీయ పోలీస్ వ్యవస్థ

2) శీతోష్ణస్థితి మార్పులపై ఏర్పడిన అంతర్జాతీయ వ్యవస్థ

3) అంతర్జాతీయ సముద్ర తీరప్రాంతాలపై ఏర్పడిన వ్యవస్థ

4) అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధిపై అంతర్జాతీయంగా ఏర్పడిన వ్యవస్థ

21. మద్ధతుధర (Minimum Support price) అనునది ( )

1) వినియోగదారులు చెల్లించే ధర

2) రైతులు ఎరువుల కొనుగోలుకు చెల్లించే ధర

3) ప్రభుత్వం రైతుల ఉత్పత్తులకొనుగోలుకు చెల్లించే ధర

4) టోకువ్యాపారస్తులు, ధళారులు రైతులు ఉత్పత్తిలకు చెల్లించే ధర.

indiavidya.com

indiavidya.com

22. *గ్రాఫ్ 12.2: భారతదేశంలో శతకోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద (బిలియన్ రూ॥లలో)*

*గ్రాఫ్ 12.3: భారతదేశంలో శత కోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య పెరుగుదల*







ఈ గ్రాఫ్ సహాయంతో క్రింది ప్రశ్నలకు (22, 23) సమాధానాలు రాయండి. (స.నై.)

22. 2004 నండి 2011 వరకు బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదల ఎంత ? ( )

1) 9 2) 12 3) 55 4) 46

23. 2011లో బిలయనీర్ల సంఖ్య పెరుగుదల ఏమి సూచించును. ( )

1) పేద వారి సంఖ్య తగ్గుదల 2) ఆదాయ అసమానతల తగ్గుదల

3) దేశ ఆర్థికాభివృద్ధి 4) ధనవంతులు/కోటీశ్వరుల సంఖ్యలో పెరుగుదల

24. దారిద్ర్యరేఖకు దిగువనున్న లేదా వారికి ప్రభుత్వం అందించే ఆహారధాన్యాలు (స.అ.ప్ర.) ( )

1) ప్రజాపంపిణీ వ్యవస్థలో లోపాలు

2) ప్రభుత్వ అజమాయిషీ సరిగాలేకపోవడం

3) అవినీతి–నల్లబజారు వసుత్వలు తరలింపు (Black marketering)

4) పైవన్నీ

indiavidya.com

indiavidya.com

25. ఇటీవల కాలంలో పట్టణీకరణ పెరుగుటకు కారణం ఏమిటని నీవు భావిస్తున్నావు. (స.అం.స్ప.)(      )

1) గ్రామీణప్రాంతాలకంటే పట్టణాలలో సౌకర్యాలు పెరుగుట

2) విద్య, ఉపాధి నిమిత్తం గ్రామీణులు పట్టణాలకు వలసవెళ్ళుట

3) గ్రామాలలో ఉపాధి, వైద్య, విద్య సదుపాయాలు లోపించుట

4) ప్రజలు పట్టణాలలో నివసించుటకు ఆసక్తి చూపించుట

26. మీ వద్ద ఆహారధాన్యాలు నిల్వ ఎక్కువగానే ఉన్నాయి. కరువు వచ్చింది. మీరు ఏమిచేస్తారు.

1) ఇంకా ఎక్కువగా ఆహారధాన్యాలు కొని నిల్వచేసుకుంటారు. (      )

2) మీ నిల్వలను అధికధరలను అమ్మడానికి ప్రయత్నిస్తారు.

3) ప్రభుత్వానికి సహాయం కొరకు లేఖ రాస్తాను.

4) నా అవసరాలు పోను మిగిలిన నిల్వలను లేనివారకి పంపిణీ చేస్తాను.

27. ఒక వ్యక్తి యొక్క సొంత నివాస స్థానం/ సొత ఊరు (Nativity) నీవు ఏవిధంగా నిర్ణయిస్తావు.

1) జన్మించిన ప్రాంతాన్ని బట్టి    2) తల్లిదండ్రుల జన్మస్థానాల్ని బట్టి (      )

3) ఎక్కువకాలం నివసించిన ప్రాంతాన్ని    4) పైవన్నీ

indiavidya.com



indiavidya.com